# ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



2వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
గురువారం 30, నవంబర్ 2023 8 పేజీలు



2వ పేజీలో...

# హై.. టెన్షన్

పోలీస్ పహరా నడుమ ఎన్నికలు

అడవుల్లో మాటువేసిన ప్రత్యేక బలగాలు

22 కేంద్ర పారామిలటరీ బలగాలు రంగంలోకి

15 అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు

మావోయిస్టు ఇలాకాలో ఐదంచెల భద్రత

ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

**చర్ల ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మన్యం ప్రాంతంలో హై టెన్షన్ నెలకొంది. నేడు ఉదయం ఏడు గంటల నుండి నాలుగు గంటల వరకు జరగనున్న పోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

# సర్వం సిద్ధం

భద్రాచ్రలం నియోజకవర్గంలో పోలింగ్

కేంద్రాలకు చేరిన సిబ్బంది, సామాగ్రి

ఎన్నికలు సజావుగా సాగేలా

అధికారులు పకడ్బందీ చర్యలు

2 లో..

నియోజకవర్గంలో మహిళా ఓటర్లే అధికం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం నియోజకవర్గంలోని ప్రజలు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమ ఓటును స ద్వినియోగం చేసుకునేందుకు అధికారులు అన్ని ఏర్పాటు చేసినట్లు ఆర్వో మంగీలాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి

పోలింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు పూర్తి

కలెక్టర్ ప్రియాంక ఆల



2వ పేజీలో...



# హై.. టెన్షన్

మొదటి పేజీ తురువాయి..



బూటకపు ఎన్నికలను బహిష్కరించాలని మావోయిస్టులు పిలుపునిచ్చిన నేపథ్యంలో మంగళవారం చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన పూసుగుప్పలో సీఆర్‌పిఎఫ్ బేష్ క్యాంపుకు కూతవేటు దూరంలో ప్రైవేటు లారీని దగ్ధం చేసి పోలీసులకు సవాల్ విసిరారు. ఎన్నికలకు రెండు రోజుల ముందు ఈ ఘటన జరగటంతో మన్యం ప్రాంతంలో మరోసారి అలజడి రేగింది. మావోయిస్టు చర్యతో ఉలికిపాటుకు గురైన పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

**పోలీసు పహారా నడుమ ఎన్నికలు...** మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో పోలీస్ పహారా నడుమ ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలను బరిష్కరించిన మావోయిస్టులు అజడులకు పాల్పడవచ్చున్న నిఘా వర్గాల సమాచారం మేరకు ఇప్పటికే మావోయిస్టులే లక్ష్యంగా అడవులను జల్లెడ పడుతున్నారు. ఏజన్సీ



ప్రాంతంలో పలు గ్రామాలలో బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో తనిఖీలు నిర్వహించారు. ప్రధాన రహదారుల పక్కన మందుపాతరలు ఏమైనా అమర్చరా అన్న అనుమానంతో ఆ దిశగా క్షుణ్ణంగా తనిఖీలు బీసీయం ఫోటో -1 నుండి 6 వరకు నిర్వహించారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణకు 22 కేంద్ర పారామిలటరీ బలగాలను రంగంలోకి దింపారు. ఇప్పటికే ఆయా బలగాలు విధి నిర్వహణలో తలమునకలైనారు. జిల్లాలో పదిహేను అత్యంత సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలలో ఐదెంచల భద్రత ఏర్పాటు చేశారు. సుమారు రెండు దశాబ్దాల తర్వాత చర్ల మండలంలోని తిప్పాపురం, ఉంజుపల్లి గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ రెండు కేంద్రాలు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు కావడంతో భద్రత మరింత కట్టుదిట్టం చేశారు. ఈ దఫా ఎన్నికలు నిర్వహణ సజావుగా సాగేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నాం, ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచిస్తుండగా మరోవైపు మావోయిస్టులు మాత్రం బూటకపు ఎన్నికలు బరిష్కరించాలని పిలుపునిచ్చిన నేపథనంయలో ఎటువంటి అలజడులకు పాల్పడతారో అన్న ఆందోళన మారుమూల గ్రామాల ప్రజలలో నెలకొంది.





# సర్వం సిద్ధం

మొదటి పేజీ తురువాయి..



ప్రకటన ప్రకారం నియోజకవర్గం లోని భద్రాచలం మండలంలో అత్యధికంగా ఓటర్ల ఉండగా ఉన్న అత్యల్పంగా వాజేడు మండలంలో ఉన్నారు. భద్రాచలం మండలంలో మొత్తం ఓటర్లు 39,586 మంది ఓటర్లు ఉండగా వీరిలో అధికంగా మహిళలు ఉన్నారు. మహిళలు 20,454 మంది ఉండగా పురుషులు 19130 మంది ఉండగా ఇతరులు ఇద్దరు ఉన్నారు. ఓటర్ల సౌకర్యార్థం 136 నుండి 179 బూత్ నెంబర్‌లకు గాను 41 పోలింగ్ కేంద్రాలను 15 ప్రదేశాలలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా చర్ల మండలంలో మొత్తం 31,236 మంది ఓటర్లు ఉండగా వీరిలో అత్యధికంగా మహిళలే ఉన్నారు. మహిళలు 16,142 మంది ఉండగా, పురుషులు 15,093 మంది ఇతరులు ఒక్కరు ఉన్నారు. వీరి సౌకర్యార్థం 60 - 95 నెంబర్ నెంబర్‌లకు గాను 36 పోలింగ్ కేంద్రాలను 28 సెంటర్‌లలో ఏర్పాటు చేశారు. దుమ్ముగూడెం మండలంలో ఓటర్లు మొత్తం 34,658 మంది ఉండగా వీరిలో అత్యధికంగా మహిళలే ఉన్నారు. మహిళా ఓటర్లు 18,136 ఉండగా పురుషులు 16,522 మంది ఉన్నారు. ఓటర్ల సౌకర్యార్థం బూత్ నెంబర్ 96 నుండి 135 నెంబర్‌లకు గాను 40 పోలింగ్ కేంద్రాలను 34 ప్రదేశాలలో ఏర్పాటు చేశారు. అదేవిధంగా వెంకటాపురం మండలంలో మొత్తం ఓటర్లు 24,500ల మంది ఉండగా వీరిలో కూడా అత్యధికంగా మహిళలు ఉన్నారు. మహిళలు 12,896 మంది ఉండగా, పురుషులు 11,603 మంది ఉండగా ఇతరులు ఒకరు ఉన్నారు. వీరి సౌకర్యార్థం 28 నుండి 59వ బూత్ నెంబర్‌లకు గాను 32 పోలింగ్ కేంద్రాలను 22 ప్రదేశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చివరిగా వాజేడు మండలంలో మొత్తం ఓటర్లు 18,681 మంది ఉండగా వీరిలో కూడా అత్యధికంగా మహిళలే ఉన్నారు. మహిళలు 9,592 మంది ఉండగా పురుషులు 9,089 మంది ఉన్నారు. వీరి సౌకర్యార్థం 1 నుండి 27 బూత్ నెంబర్‌లకు గాను 27 పోలింగ్ కేంద్రాలను 22 ప్రదేశాలలో ఏర్పాటు చేశారు. మొత్తం నియోజకవర్గ వ్యాప్తంగా 1,48,661 మంది ఓటర్ల ఉండగా అత్యధికంగా మహిళా ఓటర్లే ఉన్నారు. మహిళా 77,220 మంది ఉండగా, పురుషులు 71,437 మంది ఉండగా ఇతరులు నలుగురు ఉన్నారు. వీరి సౌకర్యార్థం నియోజకవర్గ వ్యాప్తంగా 176 పోలింగ్ కేంద్రాలను 121 ప్రదేశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని మంగీలాల్ పేర్కొన్నారు.

**ఎన్నికలు సజావుగా సాగేలా పకడ్బందీ చర్యలు ...** మండలాల స్థాయి పోలీస్, రెవెన్యూ, మండల పరిషత్ అధికారులు ఎన్నికలు సజావుగా జరగాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా భద్రత చర్యలు చేపట్టారు. ఈ ఏర్పాట్లను ఏఎస్పీ పారితోష్ పంకజ్ పర్యవేక్షిస్తున్నారు. బుధవారం సాయంత్రం వరకు గ్రామాలలో పోలింగ్ సిబ్బంది చేరుకున్నారు. ఎక్కువ శాతం నియోజకవర్గాన్ని పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తుండగా భద్రాచలం ఏజెన్సీ నియోజకవర్గం సమస్యాత్మక నియోజకవర్గం కావడంతో సాయంత్రం ఒక గంటను కుదించి 4 గంటల వరకు పోలింగ్ సమయాన్ని నిర్వహించాలని ఎన్నికల అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ తరుణంలో బీఎల్‌వోలు ఓటర్ల పోలింగ్ స్లీప్పులను ఓటర్ల ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. పోలింగ్ స్లిప్పులు అందని వారు పోలింగ్ కేంద్రాల సమీపంలో గల బీఎల్‌వోలు పంపిణీ చేయనున్నట్లు, పోలింగ్ స్లిప్పులు అందని ఓటర్లు తమ వెంట గుర్తింపు కార్డు, ఆధార్ కార్డ్, జాబ్ కార్డ్, పాస్‌బుక్, హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, స్మార్ట్ కార్డు (కార్మిక మంత్రిత్వ శాఖ పథకం ద్వారా జారీ చేయబడింది), పాస్‌పోర్టు, ఫోటో కలిగిన పెన్షన్ డాక్యుమెంట్, సర్వీస్ ఐడీ కార్డు (కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వం పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలచే ఉద్యోగులకు ఇవ్వబడిన కార్డు), అధికారిక గుర్తింపు కార్డు (ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేయబడింది) కార్డులలో ఏదైనా ఒక్కటి తమ వెంట తీసుకుని వచ్చి పోలింగ్ స్లిప్పులను పొందాలని కోరారు.

# ఓటుహక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి



మొదటి పేజీ తురువాయి..

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 29 - ప్రభాతవార్త:** ఓటుహక్కును కలిగి ఉన్న ప్రతిఒక్కరూ ఓటు వేయాలని, యువ ఓటర్లు తమ ఓటుహక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రియాంక ఆల విజ్ఞప్తీ చేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. పోలింగ్ మెటీరియల్స్ పంపిణి పూర్తి చేశామన్నారు. గురువారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4గంటలకు పోలింగ్ ముగుస్తుందన్నారు. జిల్లాలో తీవ్రవాద ప్రాబల్యం దృష్ట్యా 4గంటల వరకు పోలింగ్ ముగుస్తుందని తెలిపారు. ఎన్నికల సిబ్బంది ఇప్పటికే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారన్నారు. ఉదయం 5.30 నుంచి పోలింగ్ ప్రక్రీయ మొదలవుతుందని 6గంటలకు ఏజంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ చేసిన అనంతరం ఓటర్లను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతిస్తారన్నారు. సాంకేతిక సహకారానికి జిల్లావ్యాప్తంగా 15మంది ఈసీఐసీ నిపుణులు అందుబాటులో ఉంచామన్నారు. రిజర్వు ఈవీఎంలను అందుబాటులో ఉంచామన్నారు. అవసరమైన కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, వీడియోగ్రఫి, పోలింగ్‌స్టేషన్ ఆవరణలో కెమెరాలతో పర్యవేక్షణను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో 9,66,439మంది ఓటర్లు ఉన్నారని వీరికి 1098 పోలింగ్ స్టేషన్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల సంఘం విధానాలను అనుసరించి జిల్లాలో 25 మహిళా, 5 దివ్యాంగులు, 27 మోడల్, 5 యూత్ పోలింగ్ స్టేషన్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ స్టేషన్ల వద్ద 750 వీల్ ఛైర్లు అందుబాటులో ఉంచామని, వయోవృద్దులు, దివ్యాంగులు, బాలింతలను పోలింగ్ కేంద్రాలకు తరలించడానికి ప్రత్యేక ఆటోలను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ ప్రక్రీయ నిర్వహణకు 1313 మంది పీవోలు, 1313మంది ఏపీవోలు 2626 మంది ఓపీఓలు, 306మంది మైక్రో అబ్జర్వర్లు, పాల్గొంటున్నారని, 2398 బ్యాలెట్ యూనిట్లు, 1544 కంట్రోల్ యూనిట్లు, 1540 వీవీప్యాట్లు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఓటరు స్లిప్‌తో పాటు ఎన్నికల సంఘం సూచించిన 15రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి వెంట తెచ్చుకోవాలన్నారు. ఓటు వినియోగం రహస్యమని, సెల్ఫీలు, ఫోటోలు తీయడం నేరమని గుర్తుచేశారు. సమావేశంలో డీపీఆర్‌వో శ్రీనివాస్ ఎన్నికల విభాగగం తహసిల్దార్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఓటర్లు సమయం ముగిసేవరకు వేచిచూడకుండా సకాలంలో ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు.

# ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

మొదటి పేజీ తురువాయి..

**ఖమ్మం, ప్రభాతవార్త:** జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి స్థానిక సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఖమ్మం నియోజకవర్గ, ఖమ్మం, ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన పాలేరు నియోజకవర్గ, వైరా సాంఘీక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో ఏర్పాటు చేసిన వైరా నియోజకవర్గ, మధిర పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన మధిర నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పోలీసు కమీషనర్ విష్ణు ఎస్. వారియర్‌తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణి చేస సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించచిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వ్ పోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 5 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో మొత్తం 1456 పోలింగ్ కేంద్రాలలో 12 లక్షలకు పైగా ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తప్పనిసరిగా నవంబర్ 30న జరిగే పోలింగ్‌లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి వారి ఓటు హక్కును వినియోగించుకోవాలనని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన త్రాగునీటి, టాయిలెట్ ఇతర వసతులు కల్పించామని అన్నారు. దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్, ట్రై సైకిళ్లు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. జిల్లాలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా విస్తృతంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

## -సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా-ఇవిఎంల పంపిణీ ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్,సిపి



**మధిర,నవంబర్29(ప్రభాతవార్త**

నియోజకవర్గంలో గురువారం జరగనున్న ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగేందుకు అవసరమైన కట్టుదిట్టమైన చర్యలను చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ విపిగౌతమ్, పోలీస్‌కమీషనర్ విష్ణువారియర్ రిటర్నింగ్ అధికారి జి.గణేష్, తెలిపారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రం పరిధిలోని ఖాజీపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ సిబ్బంది,ఇవిఎంల పంపిణీ (డి స్ట్రిబ్యూషన్)కేంద్రంలో పంపిణీ ఏర్పాట్లను వారు పర్యవేక్షించారు. ఈసం దర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ ఉదయం 6.గం.లకు మాక్‌పోలింగ్‌తో ప్రారంభమవుతుందని, 7గం.లనుండి సాయంత్రం 5గం.లవరకు ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకో వచ్చునన్నారు. ఎన్నికల కమీషన్ ఇచ్చిన ఆదేశాలకు అనుగునంగా ఎన్నికల అధికారులకు సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో 2,21,326మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 1,07,111 మంది పురుషులు, 1,14,206మంది మహిళలు, ట్రాన్స్‌జెండర్‌లు09మంది ఉన్నారన్నారు.ఐదు మండలాల పరిధిలో మొత్తం 268 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈబూత్‌లు 106సాధారణపోలింగ్ లొకేషన్లు ఉండగా,85సమస్యాత్మకమైనవిగా గుర్తించడం జరిగిందన్నారు. పోలింగ్ నిర్వహణలో బాగంగా 1072 మంది 38మంది మైక్రో అబ్జర్వర్లు గా అధికారులు విధులను నిర్వహించనున్నారన్నారు. అన్ని బూత్‌లలోఅవసరమైన మౌళిక ఏర్పాట్లను చేయడంతో పాటు విధినిర్వహణలో పాల్గొంటున్న పిఒ,ఎపిఒ, అధికారులకు కూడా భోజన ఏర్పాట్లను చేయడం జరిగిందన్నారు. పోలింగ్ స్టేషన్ల పరిధిలో 144 సెక్షన్‌ను అమలుచేయడం జరుగుతున్నదన్నారు. బందోబస్తు చర ్యల్లోబాగంగా ముగ్గురు డిఎస్పీలు,పదిమంది సిఐలు,28మంది ఎస్ఐలతో పాటు మొత్తం 620మంది ఈవిధుల్లో పాలుపంచుకోనున్నట్లు వారు తెలిపారు. నియోజకవర్గానికి సంబందించి పారామిలటరీ సిబ్బంది 15సెక్షన్లు, కర్ణాటక స్పెషన్‌పోలీస్ ఒకసెక్షన్ మంది అదనపు బలగాలుగా కేటాయించడం జరిగిందన్నారు. సమస్యాత్మక కేంద్రాలలో సిసికెమెరాలతో నిఘాను ఏర్పాటుచేయడం జరిగిందని, ప్రతి కేంద్రంతో ఎన్నికల కమీషన్‌కు అనుసంధానం చేయడం జరిగిందన్నారు. పోలింగ్ ప్రశాంతంగా కొనసాగేందుకు అన్ని రాజకీయపార్టీలు, ప్రజలు సహకరించాలని వారు కోరారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : పోలింగ్ జరిగే ప్రాంతాలలో రాజకీయపార్టీలు ప్రచారాలను చేయరాదని, 200మీ. దూరంలో మాత్రమే ఓటర్లకు అవసరమైతే ఓటర్‌స్లిప్‌లు అందచేయవచ్చునన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టడం చేయరాదని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాలలోకి సెల్‌ఫోన్‌లు, అగ్గిపెట్టెలు, ఎలక్ట్రానిక్ వస్తువులను నిషేధించినట్లు పేర్కొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భద్రాచలం టౌన్ కానిస్టేబుల్ కేతబోయిన ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం భద్రాలం పట్టణంలోని హిల్ గౌతమ్ మోడల్ స్కూల్‌లోని విద్యార్థులకు వారి భవిష్యత్తులపై పలు సూచనలు చేశారు. ఉత్తేజ పూర్వకమైన ప్రసంగంతో అవగాహన కల్పించి విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. విద్యార్థులకు పాఠశాల విద్యాభ్యాసం తమ జీవితాలకు జీజం వంటిదని, చెడు వ్యసనాల వైపుకు మళ్ళకుండా చక్కగా చదువుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మణికంఠ, జమునలు ప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యంతో పాటు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





# పోలింగ్ సిబ్బందికి సూచనలు చేసిన ఎస్పీ





**కొత్తగూడెం క్రైం, నవంబర్ 29 - ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రం సమీపంలోని లక్ష్మీదేవిపల్లిలో ఉన్న శ్రీరామచంద్ర డిగ్రీ కాలేజీలో ఏర్పాటు చేసిన ఈవీఎంల పంపిణీ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ సందర్శించారు. ఎన్నికల విధులకు హాజరవుతున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి, పోలింగ్ సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. ప్రతీ పోలింగ్ కేంద్రం వద్ద సిబ్బంది పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాలకు సుమారు 200 మీటర్ల దూరం వరకు ఎలాంటి ప్రచారాలు చేయవద్దని అన్నారు. ఎవరైనా ఎన్నికలకు ఆటంకం కలిగించినా, అవాంఛణీయ సంఘటనలు సృష్టించే వారిని గుర్తించి అదుపులోకి తీసుకోవాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అందరూ సహకరించాలని అన్నారు.

## 2న బాలబాలికల ఖోఖో ఎంపికలు

**కొత్తగూడెం స్పోర్ట్స్, - ప్రభాతవార్త:**

ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 14 బాలబాలికల ఖోఖో ఎంపికలు డిసెంబర్ 2వ తేదీన స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం ఖమ్మంలో నిర్వహించనున్నారని ఉమ్మడి జిల్లాల డీఈవోలు సోమశేఖరశర్మ, ఎం.వెంకటేశ్వరచారీలు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికల్లో పాల్గొనే ఆసక్తి ఉన్న అండర్ 14 ఖోఖో క్రీడాకారులు డిసెంబర్ 2వ తేదీ ఉదయం 9 గంటలకు సర్దార్ పటేల్ స్టేడియం ఖమ్మంలో హాజరుకావాలని, ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతూ 1.1.2010 తర్వాత జనినమంచిన వారు అర్హులని అన్నారు. ధృవీకరణ పత్రాలు లేని వారిని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరని చెప్పారు. మరిన్ని వివరాలకు 8019952592, 7989731339 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## నేరాలు-దారుణాలు

## నేడు ఎన్నికల పోలింగ్
## -పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బూర్గంపహాడ్ మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఏఈఆర్ఓ తిరుమల చారి బుధవారం తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 57 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. మొత్తం ఓటర్లు 48645, పురుషులు 23957, స్త్రీలు 24686 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును నమోదు తీసుకోవాలని తెలిపారు. ప్రోసీడింగ్ అధికారులు బుధవారం సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారని, ప్రతి పోలింగ్ కేంద్రాల్లో పీఓపీఓతోపాటు ముగ్గురు ఓపీఓలు సిబ్బంది ఉంటారని తెలిపారు. దివ్యాంగులకు, వృద్ధులకు వీల్ చైర్‌లు సిద్ధంగా ఉంచామని తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉండటంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఐ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేశారు అని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో అదనపు బలగాలను ఏర్పాటు చేశామని తెలిపారు. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ఎవరు గుమ్మికూడి ఉండరాదని హెచ్చరించారు. 250 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించినట్లు తెలియజేశారు.

## పున్నయ్యకు నివాళి



**జూలూరుపాడు, నవంబర్ 29 - ప్రభాతవార్త:**

జూలూరుపాడు గ్రామానికి చెందిన మంగముడి పున్నయ్యకు బుధవారం వైరా అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్, సొసైటీ చైర్మన్ వెంకట్‌రెడ్డిలు ఘనంగా నివాళులర్పించారు. నాగేశ్వరరావు తండ్రి పున్నయ్య ఇటీవల మృతి చెందాడు. దశదిన కార్యక్రమాల్లో పాల్గొన్న పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో ఆర్యవైశ్య మహాసభ మాజీ మండల అధ్యక్షుడు పెండ్యాల ప్రసాదరావు, తిప్పర్తి శివ, ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్‌రావు, వేల్పుల నరసింహారావు, నర్వినేని పుల్లారావు, దరావత్ రాంబాబు, కోటా కుమార్, పోతురాజు నాగరాజు, సాయిల కృష్ణయ్య, చింతా జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.


**Format C-1**

Declaration about criminal cases
(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 ( public Interest Foundation & Ors Vs. Union of India & Anr )

Name and address of candidate: **Ravi Uke**
Name of the Political party: **GONDWANA DANDAKARANYA PARTY**
Name of the Election: **Telangana State Legislative Assembly**
Name of the Constituency: **118 – Aswaraopeta (ST)**

I Ravi Uke, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| S.No. | Name of Court | Case No. and Dated | Status of Cases | Sections of Acts concerned and brief description of offences |
|---|---|---|---|---|
| 1 | Prl Junior Civil Judge cum J.F.C.M- Kothagudem | CC No 2225/2021 | Pending | 188, 269 IPC 3EDA, 51(B) DMA Violating of Disaster Management |
| 2 | Prl Junior Civil Judge cum J.F.C.M- Kothagudem | CC No.161/2022 | Pending | 143, 447, 427 r/w 149 IPC Illegal Trespass |

(B) Details about Cases of conviction for Criminal Offences : Nil

S/d- GONDWANA DANDAKARANYA PARTY, Aswaraopeta

# పినపాకలో పోలింగ్ ఏర్పాట్లు పూర్తి

**-ఎన్నికలు సజావుగా జరిగేలా అవసరమైన చర్యలు-పినపాకలో 1,98,402 మంది ఓటర్లకుగాను 244 పోలింగ్ కేంద్రాలు**
**-ప్రత్యేక వాహనాల్లో ఎన్నికల సామాగ్రి ఎస్కార్ట్ ద్వారా తరలింపు-పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**



*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 29 :* నేడు పినపాక నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ తెలిపారు. ఆయన బుధవారం మణుగూరు జెడ్పీ కో-ఎడ్యూకేషన్ హై స్కూల్‌లో పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేసి



సిబ్బందిని ఎస్కార్ట్ ద్వారా పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సజావుగా ఎన్నికలు జరిగేలా అవసరమై అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇందుకు ప్రజలు సహకరించాలని అన్నారు. పినపాక నియోజకవర్గం అంతటా 30 తారీఖు సాయంత్రం వరకు 144 సెక్షన్ కింద నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయన్నారు. పినపాక నియోజకవర్గం వ్యాప్తంగా 244 పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సామాగ్రి, సిబ్బందిని ఎస్కార్ట్ ద్వారా పంపించడం జరిగిందన్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 1200 మంది పోలింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లో పీవో,



ఏపీవో, ఓపీవోలతోపాటు మైక్రో అబ్జర్వర్లు, సెక్టార్ ఆఫీసర్లు, పోలీసు సిబ్బంది ఎన్నికల విధుల నిర్వహణలో పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. పినపాక నియోజకవర్గంలో 1,98,402 మంది ఓటర్లు ఉన్నారని ఇందుకోసం 244 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు



తెలిపారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలో 120 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని మరో 124 సాధారణ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు.



మొత్తం 25 రూట్లు ఉన్నాయని, 120 వెబ్ కాస్టింగ్ ఏర్పాటుతోపాటు 84 సీసీ కెమెరాలు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సుమారు 50 బస్సుల్లో ఎన్నికల సామాగ్రిని, ఎస్కార్ట్ ద్వారా ఏడు మండలాలకు తరలించామన్నారు. ఉదయం 7 గంటల నుండి



సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నియోజకవర్గం వ్యాప్తంగా 1,98,402 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారని, ఇందులో మహిళలు 1,00,577, పురుషులు 97,821, థర్డ్ జండర్స్ 4 ఉన్నారు. పినపాక నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల బరిలో 18 మంది అభ్యర్థులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో రాఘవరెడ్డి, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పినపాకలో అత్యంత భద్రత

**-ప్రత్యేక కేంద్ర బలగాలతో బందోబస్తు**
**-ఎన్నికల విధుల్లో 500 మంది పోలీసు సిబ్బంది**
**-సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలపై గట్టి నిఘా**
**-మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, :* పినపాక నియోజకవర్గం శాసన సభ ఎన్నికల కోసం అత్యంత భద్రతా విధానం అమలు చేస్తున్నామని ప్రత్యేక కేంద్ర బలగాలతో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు తెలిపారు. ఆయన బుధవారం మణుగూరు జెడ్పీ కో ఎడ్యూకేషన్ హై స్కూల్ నందు ఈ నెల 30న జరగనున్న పినపాక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేకంగా పోలీసు కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు కేటాయించి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గుర్తించి పక్కగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక బందోబస్తుతో పాటు అధనంగా మానవరహిత వైమానిక వాహనంతో



నిఘా ఉంటుందన్నారు. ప్రత్యేకంగా సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలపై ఈ వాహనం ద్వారా గట్టి నిఘా ఉంటుందని, సుమారు 17 కిలోమీటర్ల దూరంలో ఏరియల్ ఛాయాచిత్రాలు అందించడం జరుగుతుందన్నారు. పినపాక ఏజెన్సీలో మావోయిస్టు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఖచ్చితంగా కేంద్ర బలగాలతో బందోబస్తు నిర్వహిస్తున్నామని అన్నారు. పినపాక నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో 9 కంపెనీల చెందిన కేంద్ర బలగాలతోపాటు 500



మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నామని అన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద పటిష్టమైన భద్రత ఉంటుందని ఇప్పటికే 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా 500 మంది సిబ్బందితోపాటు 9 కంపెనీలకు చెందిన కేంద్ర బలగాలు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలతోపాటు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలకు అధనపు బలగాల ద్వారా భారీ భద్రత ఏర్పాట్లు ఉన్నాయన్నారు. ప్రతి మండలంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఉందని, ప్రతి రూట్‌లో పోలీసు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల విధుల్లో ఇతర డిపార్టుమెంట్ల నుండి 147 మంది హోం గార్డులు 97 మంది, సివిల్ పోలీసులు 96 మందితోపాటు ఏడుగురు సీఐలు, 12 మంది ఎస్సైలు, 50 మంది ఏఎస్సైలు, ఒక్క డీఎస్పీ పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. 25 రూట్లు ఉన్నాయని, 120 నక్సల్ ప్రభావిత ప్రాంతాల పోలింగ్ స్టేషన్లు, మరో 124 సాధారణ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని ఆయన తెలిపారు.




## ఆర్థిక సహాయం



*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 29 :* మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్ నందు భరోసా వెల్ఫేర్ సొసైటీ ద్వారా తలసేమియా బాధితురాలికి రూ.20వేలు ఆర్థిక సహాయం సింగరేణి ఉద్యోగి ఎజ్జుల రవికిరణ్ సుదీప్తి దంపతులు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో భరోసా వెల్ఫేర్ సొసైటీ ప్రసిడెంట్ అమీనుద్దీన్, వరుణ్‌కుమార్, కిరణ్, ఆంజనేయులు, నాసర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## గొత్తెగూడెం చేరిన కొండ గొర్రె



**మేడారం, ప్రభాతవార్త :** అడవిలో సంచరిస్తున్న కొండగొర్రె గొత్తెగూడెం చేరిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని ఫారెస్టు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. తాడ్వాయి సమీపంలోని కామారం గ్రామానికి దగ్గరగా నివసిస్తున్న గొత్తెకోయ గిరిజనులు మేకలు, పశువులతో అడవిలో మేతను మేపడానికి ప్రతి రోజు వెళ్తుంటారు. కామారం గ్రామం తరువాత మేడారం సమీపంలోకి వెళ్ళగానే కొండగొర్రె పల్లి ఒకటి మేకల మందలో కలిసింది. సాయంత్రం ఇంటికి చేరుకోగానే మేకలలో ఉన్న కొండ గొర్రె పిల్లను గొత్తికోయ గిరిజనులు చూశారు. భద్రాచలం పిల్లను దాచి మేక పాలు పట్టడం చేశారు. రెండు, మూడు రోజుల తరువాత అడవి జంతువు పిల్లను గూడెంకు చేరిన విషయాన్ని జంతు విభాగం అధికారులకు తెలిపారు. కొండగొర్రె పిల్లలను తీసుకుని వెళ్ళి వైల్డ్ లెఫ్ రేంజన్ చౌకత్‌అలీ ఆఫీసులో ఉండగా గొత్తికోయలు వెళ్ళి అతనికి ఇచ్చారు. జరిగిన విషయాన్ని అంతా అతని దృష్టికి తెచ్చారు. కొండగొర్రె పిల్లను అప్పగించిన కామారం గొత్తె కోయలను అభినందించారు. ఇతే తమ దృష్టికి తేవాలని ఆయన అన్నారు. కొండ గొర్రె పిల్లలను వరంగల్ తీసుకు వెళ్ళి జూ పార్కులో వేశారు. ఈ క్రమంలో అడవి జంతువుల సంరక్షణ చేయాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో అడవిలో ఉంటున్న అడవి జంతువుల పిల్లలు గ్రామాలకు చేరుతున్నాయి. ఇప్పటికైనా ఫారెస్టు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని అడవి జంతువుల సంరక్షణకు చర్యలు చేపట్టినట్లు అయితే బాగుంటుందని అంటున్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి స్వరూపారాణి, మరో సెక్షన్ అధికారి లింగయ్య, బీట్ అధికారి నవ్యశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలోని ఆసుపత్రును సందర్శించిన డిఎంహెచ్ఓ

**గూడూరు, నవంబర్ 29, ప్రభాతవార్త** ఏజెన్సీ ప్రాంతంలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లోని ప్రభుత్వ వైద్యశాలలు, వెల్‌నెస్ సెంటర్లను జిల్లా వైద్యాధికారి డాక్టర్ అంబరీష బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రులలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించిన అంబరీష అక్కడ అందిస్తున్న వైద్య సేవల గురించి సమీక్షించారు. డిఎంహెచ్ఓ తన సందర్శనలో భాగంగా గూడూరు మండలంలోని భూపతిపేట వెల్‌నెస్ సెంటర్‌తో పాటు కొత్తగూడ పిహెచ్‌సి, పొగుళ్లపల్లి, వేలుబెల్లి వెల్‌నెస్ సెంటర్లు, కోమట్లగూడెం, గంగారం పిహెచ్‌సిలతో పాటు బత్తులపల్లి హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసారు. ఆయా కేంద్రాల్లో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. గర్భిణీ స్త్రీలందరికీ టిడి వ్యాక్సినేషన్ చేయాలని, వ్యాధి నిరోధక టీకాల లక్ష్యాన్ని వంద శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. అసంక్రమిత వ్యాధులను ప్రాథమిక స్థాయిలో గుర్తించి చికిత్స అందించాలన్నారు. దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులపై ప్రజలకు అవగాహన కలిగించి వారు పరిసరాల పరిశుభ్రత పాటించేలా సూచించాలని కోరారు. క్షయ వ్యాధిని గుర్తించేందుకు తెమడ పరీక్షలు చేయాలని, ముఖ్యంగా రక్తహీతన ఉన్న వారిని గుర్తించి ఐరన్ ఫోలిక్ ట్యాబ్లెట్లను ఇవ్వాలని ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు.

# పోలింగ్‌కు సర్వం సిద్ధం-సిబ్బందికి సామగ్రి పంపిణీ

## -ఓటు హక్కును సద్వినియోగపర్చుకోండి: ఆర్‌ఓ-184పోలింగ్ కేంద్రాలు-900ల మంది సిబ్బంది

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త**

భారత ఎన్నికల కమీషన్ ఆదేశానుసారం అశ్వారావుపేట నియోజకవర్గంలో నేడు జరిగే ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయని ఓటర్లంతా నిర్భయంగా తమ ఓటుహక్కును సద్వినియోగ పర్చుకోవాలని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు భద్రాద్రి కొత్తగూడెం





జిల్లా అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఇవిఎంల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 184పోలింగ్ కేంద్రాలకు గాను 124 లోకేషన్లుగా విభజించడం జరిగిందని ఒక్కోసెక్టార్‌కు 2బస్సులను ఏర్పాటు చేశామని అన్నారు. 184 పోలింగ్ కేంద్రాలకు గాను 900ల మంది ఎన్నికల సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారని అన్నారు. సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల్లో 8 మంది కేంద్రబలగాల సిబ్బంది విధులు నిర్వహిస్తారని తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు గాను 3 ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌లు ఉండగా మైక్రో అబ్జర్వర్‌లు, వెబ్ కాస్టింగ్, వీడియో కవరేజీ ద్వారా ఎన్నికల సరళిని పరిశీలించడం జరుగుతుందని అన్నారు. మొత్తం అశ్వారావుపేట నియోజకవర్గానికి గాను 14మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులందరికి మరొక్కమారు అన్ని అంశాలపై వివరణ ఇవ్వడం కూడా జరిగిందని అన్నారు. ఇప్పటికే అన్ని మండలాల్లో పోలింగ్ స్లిప్‌లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.





ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో అధికారులకు, పోలింగ్ ఏజెంట్‌లకు సిబ్బందికి సహకరిస్తూ నిజాయతీగా, నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. అనంతరం పోలింగ్ కేంద్రాల వారీగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సామగ్రిని అందించి సెక్టోరియల్ వారీగా కేటాయించిన వాహనాలను సిబ్బందిని తరలించారు. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేందుకు గాను నియోజకవర్గంలో 440 మంది లోకల్ పోలీస్ సిబ్బంది 6 కేంద్ర బలగాల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇదిలా ఉండగా అశ్వారావుపేట నియోజకవర్గంలో మొత్తం 155961 మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 76193 మంది కాగా స్త్రీలు 79761 మంది, ఇతరులు ఏడుగురు ఉన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోను మిగిలిన వారు ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గం నక్సల్స్ ప్రభావిత నియోజకవర్గం కావడంతో ఉదయం 7గంటల నుండి సాయంత్రం 4గంటల వరకూ పోలింగ్



జరుగుతుందని ఓటర్లు గమనించాలని వివరించారు.

## పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

**అన్నపురెడ్డిపల్లి, నవంబరు 29, ప్రభాతవార్త**

గురువారం జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు మండలంలో పోలింగ్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికలరిటర్నింగ్ అధికారి (తహశీల్దార్) జగదీశ్వరప్రసాద్ బుధవారం తెలియజేశారు. మండల వ్యాప్తంగా 20 పోలింగ్ కేంద్రాలలో 16,555 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. పోలింగ్ సందర్భంగా మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలుజరుగకుండా 144 సెక్షన్ విధించటం జరిగిందని, ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్‌ప్రక్రియ కొనసాగుతుందని, ప్రశాంతమైన వాతావరణంలో



ప్రజలందరూ తప్పకుండా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# నేడు పోలింగ్‌కు సర్వం సిద్ధం

**కారేపల్లి, నవంబర్ 28, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా వైరా నియోజకవర్గానికి సంబంధించి గురువారం జరగనున్న ఎన్నికల్లో భాగంగా సింగరేణి మండలం లో పోలింగ్ కేంద్రాల ఏర్పాటు సిబ్బంది నియామకం పూర్తయింది మండలంలో 61 పోలింగ్ కేంద్రాల ద్వారా 305 పోలింగ్ సిబ్బందితోపాటు 200 మంది పోలీస్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం 7 గంటలకు ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమై సాయంకాలం ఐదు గంటల వరకు కొనసాగుతుంది మండల వ్యాప్తంగా మొత్తం 45011 ఓటర్లు ఉండగా వారిలో పురుషుల 22178 మంది ఓటర్లు ఉండగా, 22830 మంది మహిళ ఓటర్లు ఉన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఎమ్మార్వో వంకాయల సురేష్ కుమార్ తెలిపారు ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చి ఓటు



హక్కు వినియోగించుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటుతోపాటు సమస్యాత్మక గ్రామాలను 13 గుర్తించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు పోలింగ్ సిబ్బంది ఏసీపీ సిఆర్పిఎఫ్ సింబరాజు సిఐ బాలరాజు కారేపల్లి సీఐ తిరుపతి రెడ్డి ఎస్సైపి రామారావు లతో పాటు భద్రత ఏర్పాట్లు చేపట్టారు శాంతి భద్రతల విషయమై కారేపల్లి ఎస్ఐ మాట్లాడుతూ స్టేషన్లో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్క ఓటరు వోట్ హక్కును వినియోగించుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరంలో ట్రాఫిక్ కి ఇబ్బంది కాకుండా వాహనాలను పార్కింగ్ చేసుకొని, సెల్ఫోనును బయట పెట్టి ఆధార్ కార్డు, లైసెన్స్, ఓటర్ ఐడెంటిటి కార్డును తీసుకొని క్యూ లైన్లో వెళ్లి ఓటింగ్లో పాల్గొనాలన్నారు. 100 మీటర్ల బయట వివిధ పార్టీ కు చెందిన వారు టెంట్లు ఏర్పాటు వాహనాలు నిలుపుదల ఎక్కువ మంది ప్రజలు,



పార్టీకి సంబంధించిన కార్యకర్తలు గుమిగూడి ఉండటం చేయకూడదన్నారు అదేవిధంగా ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు వీలుగా పార్టీల నాయకులు కార్యకర్తలు ఓటర్స్ ను ప్రభావితం చేయకూడదన్నారు. ఓటు వేసిన తర్వాత ఓటర్స్ ఎవరు పోలింగ్ స్టేషన్ల పరిసర ప్రాంతాల్లో ఉండకూడదన్నారు.




## ఎన్‌టిఆర్ విగ్రహం ప్రాంగణ ధ్వంసం పట్ల ఖండన



**దమ్మపేట, నవంబర్ 29 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నాయుడుపేట జంక్షన్‌లో దివంగత ఎన్‌టి రామారావు విగ్రహ ప్రాంగణం వద్ద గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడాన్ని అశ్వారావుపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జి కాంత్రం స్వామిదొర తీవ్రంగా ఖండించారు. బుధవారం మండలంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద గ్రిల్స్, టైల్స్ ను గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టారని అన్నారు. ఈ చర్యను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట, దమ్మపేట మండలాల టిడిపి అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు, ఎండి వలీపాషా, టిడిపి సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం, నాయుడు వీరాస్వామి, నాయుడు సుబ్బారావు, బ్రహ్మానందరావు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి
## పగడ్బంధీ చర్యలు చేపట్టిన అధికారులు



**దమ్మపేట, నవంబర్ 29 ప్రభాతవార్త:**

అశ్వారావుపేట అసెంబ్లీ ఎన్నికకు సంబంధించి దమ్మపేట మండలంలో ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. దమ్మపేట మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల అదికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. బూత్‌ల సంఖ్య నమోదు, ఇతర అంశాలను




పొందుపరిచారు. కాగా సిబ్బంది తమకు కేటాయించబడిన ఎన్నికల సామగ్రితో పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకున్నారు. పోలీస్‌ల పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. గురువారం ఉదయం 7గంటల నుండి సాయంత్రం 4గంటల వరకూ జరిగే పోలింగ్ జరుగుతుందని మండలంలోని ఓటర్లు గమనించి నిర్ణీత సమయంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకొని తమ అమూల్యమైన ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

## దమ్మపేటలో భారీగా మద్యం సీజ్

**దమ్మపేట, నవంబర్ 29 ప్రభాతవార్త:**

దమ్మపేట మండలంలో గురువారం భారీగా మద్యం సీజ్ కాబడింది. అధికారులు ఎన్నికల నిబంధనల మేరకు తనిఖీలు నిర్వహిస్తుండగా మండల పరిధిలోని దురదపాడు గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీసాలను గుర్తించారు. ఎఫ్ఎస్ టీం అధికారి కృష్ణ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించగా 695 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు.

# కామేపల్లిలో ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

*- ఓటు హక్కును వినియోగించుకోనున్న 34,364 మంది ఓటర్లు- పురుషులకన్నా మహిళా ఓటర్లే ఎక్కువ*
*- పోలింగ్ కేంద్రాలకు సామాగ్రితో చేరుకున్న అధికారులు, సిబ్బంది- పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు*





***కామేపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త:*** ప్రతిష్టాత్మకంగా గురువారం జరగనున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికల పోలింగ్‌కు కామేపల్లి మండలంలో అన్ని ఏర్పాట్లను అధికార యంత్రాంగం బుధవారమే పూర్తి చేసారు. మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీలలో 36 పోలింగ్ కేంద్రాల్లో 34,364మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపిడివో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. వారిలో 16,962 మంది పురుష ఓటర్లు, 17,402 మంది స్త్రీలు ఉన్నట్లు తెలిపారు. పురుష ఓటర్లు కన్నా స్త్రీల ఓటర్లే మండలంలో ఎక్కువ సంఖ్యలో ఓటు హక్కును వినియోగించుకోనున్నారని చెప్పారు. దివ్యాంగులు, వయోవృద్ధుల సౌకర్యార్ధం పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపులను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. దివ్యాంగులను వారి ఇంటి నుండి పోలింగ్ కేంద్రాలకు తీసుకవెళ్లేందుకు గాను ట్రైసైకిళ్లను కూడా ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది ఇప్పటికే సామాగ్రితో కేంద్రాలకు చేరుకోవటం జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటర్లు కేంద్రాల వద్ద అసౌకర్యానికి లోను కాకుండా తాగునీరు, విద్యుత్, వైద్యం, మూత్రశాలల సదుపాయం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఓటరు తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని కోరారు. పోలింగ్‌ను ప్రశాంతంగా, కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కాగా పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి భారీ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు సిఐ బి. తిరుపతిరెడ్డి, ఎస్ఐ పి. ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఎంపిడివో విజయభాస్కర్‌రెడ్డి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు పెండ్ర అనిల్‌కుమార్, హట్కర్ పార్వతి, సిబ్బంది మేకల రామారావు, అజ్మీరా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ పహారా నడుమ కామేపల్లి

*- అతి సమస్యాత్మక గ్రామాల్లో సాయుధ పోలీసు బలగాల బందోబస్తు*
*- పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు- మూడంచెల భద్రత నడుమ గ్రామాలు*
*-శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు- సిఐ బి.తిరుపతిరెడ్డి, ఎస్ఐ పి.ప్రవీణ్‌కుమార్*





***కామేపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త:*** కామేపల్లి మండలంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం నిర్వహిస్తుండటంతో పోలీస్‌లు గ్రామాల్లో మకాం వేసి భారీగా బందోబస్తు నిర్వహిస్తున్నారు. పోలింగ్ ప్రశాంతంగా పకడ్బందీగా నిర్వహించేందుకు గాను ముందస్తుగానే మకాం వేసి బందోబస్తు చర్యలను చేపడుతున్నారు. అతి సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక నిఘాను ఏరా ్పటు చేసారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలుచేస్తున ్నట్లు సిఐ బి. తిరుపతిరెడ్డి, ఎస్ఐ పి. ప్రవీణ్‌కుమార్ బుధవారం తెలిపారు. మండల పరిధిలోని 24 పంచాయతీల్లో ఏర్పాటు చేసిన 36 పోలింగ్ కేంద్రాల వద్ద గ్రామాల్లో మూడంచెల భద్రత చర్యలను చేపడుతున్నట్లు చెప్పారు. పోలింగ్‌కు 2 రోజుల ముందు నుండే మద్యం, బెల్ట్‌షాపులను మూసివేయడం జరిగిందన్నారు. రౌడీషీటర్లను కూడా బైండోవర్ చేసిన్నట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో పారామిలిటరీ సిబ్బంది, సాయుధ బలగాలతో కవాతును కూడా నిర్వహించటం జరిగిందన్నారు. పోలింగ్ ప్రక్రియను మొత్తం వెబ్‌కాస్టింగ్ చేయనున్నట్లు చెప్పారు. ప్రతి ఓటరు విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకావద్దని కోరారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసినా శాంతిభద్రతలకు విఘాతం కల్గించినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ ్చరించారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఓటర్లు, అభ్యర్థులు, రాజకీయ పక్షాలు సహకరించాలని కోరారు. నిబంధనలకు లోబడి నడుచుకోవాలని అన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే ఎంతటివారిపై నైనా చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. మండలంలోనే రాజకీయ చైతన్యవంతమైన అతిసమస్యాత్మకమైన పండితాపురం గ్రామం మొత్తాన్ని నిఘాలో ఉంచడం జరిగిందని అన్నారు.

# రాత్రంతా నగదు పంపిణీలోనే నిమగ్నం



***కామేపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త:*** గెలుపే లక్ష్యంగా రాజకీయ పార్టీలు ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ వ్యూహాత్మకంగా పోటీపోటీగా వ్యవహరిస్తున్నాయి. తమ పార్టీ అభ్యర్ధికి ఓటర్లు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని భావించి రాజకీయ పక్షాల నేతలు, వారి మద్దతు దారులు ప్రణాళిక బద్దంగా ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ మునుపెన్నడూ లేని విధంగా పోటీలు పడుతూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి మచ్చిక చేసుకున్నారు. రాత్రి పగలు అనే తేడా లేకుండా ఓటర్లకు రూ.1100 నుండి రూ.1000 వరకు నగదును పంపిణీ చేశారు. రాత్రంగా జాగారం చేసి ప్రతి ఓటరు ఇంటికి వెళ్లి నగదును అందించి తమ పార్టీ అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్ధించారు. మరికొన్ని గ్రామాల్లో ఓటర్లకు నగదుతోపాటు మద్యం బాటిళ్లను, చికెన్ కూడా అందజేసారు. తమ పార్టీ అభ్యర్ధికి ఓట్లు వేసి గెలిపిస్తే మీ సమస్యలు పరిష్కరించటంతోపాటు గ్రామాలు కూడా అభివృద్ధి చెందుతాయని ఇబ్బడి ముబ్బడిగా హామీల వర్షం కురిపిస్తూ అభయమిచ్చారు.

అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద మొత్తంలో ఓటర్లకు డబ్బులు, మద్యం పంపిణీ చేయడం మండల చరిత్రలో ఇదే ప్రప్రథమం. అధికారులు, ఉదో ్యగులు, సిబ్బంది పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లలో నిమగ్నం కాగా అభ్యర్థులు వారి మద్దతుదారులు, రాజకీయపక్షాల నేతలు డబ్బుల పంపిణీలో నిమగ్నమయా ్యరు. మా పార్టీ అభ్యర్థికే ఓట్లు ఎక్కువగా పడతాయని ఒకరు, లేదు మా పార్టీ అభ్యర్థికే ఓట్లు ఎక్కువగా పడతాయని మరొకరు చర్చించుకుంటున్నారు. చేసిన డబ్బుల పంపిణీతో పొందనున్న ఓట్లతో గెలుపు ఓటములుపై అపుడే చర్చోపచర్చలు సాగిస్తున్నారు. గెలుపుపై ధీమాను కూడా వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద భారీగా నగదు పంపిణీతో రాజకీయ పార్టీలు ఎడతెరపి లేకుండా చేస్తున్న ప్రచార, ప్రలోభ కార్యక్రమాలతో రాజకీయం మరింత వేడెక్కుతుంది.

మరి ఓటరు మహాశయులూ, ఎన్నికల్లో ఏ పార్టీని ఏ అభ ్యర్ధిని ఆదరించి గెలిపిస్తారోనన్న విషయం డిసెంబర్ 3న తేటతెల్లం కానుంది. అప్పటి వరకు అందరూ నిరీక్షించాల్సిందే.




## విదేశాల నుండి తన ఓటు వేసేందుకు స్వదేశానికి వచ్చిన యువకుడు



***తిరుమలాయపాలెం, నవంబర్ 29, ప్రభాతవార్త :*** నవంబర్ 30న తెలంగాణ రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నందున విదేశాల్లోని లండన్ నగరంలో ఉద్యోగం చేస్తున్న తిరుమలాయపాలెం మండలం హైదర్ సాయి పేట గ్రామానికి చెందిన మట్టా రాకేష్ అనే యువకుడు తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు స్వగ్రామం చేరుకున్నాడు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ లండన్ లో ఎన్నో ముఖ్యమైన పనులు ఉన్న ఐదేళ్లకోసారి వచ్చే ఎన్నికలు ఎంతో ప్రాముఖ్యమైన అని భారతీయులు ఎక్కడున్నా ఎన్నికల సమయం కల్లా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు స్వదేశానికి వచ్చి తమకు నచ్చిన నాయకుల్ని అమూల్యమైన ఓటు ద్వారా ఎన్నుకోవాలని ఆయన కోరారు అంతేకాకుండా రాష్ట్రంలో యువకులు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకొని తమకు మంచి చేసే నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. ఎన్నికల సందర్భంగా సోంత ఊరికి రావటం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని ఆయన తెలిపారు.

## సమస్యాత్మక గ్రామాల్లో పటిష్ట బందోబస్తు

### పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసిన ఈసీ



***తిరుమలాయపాలెం, నవంబర్ 29, ప్రభాతవార్త :*** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కమిషన్ ఎన్నికల నగారా మోగించినప్పటి నుండి అభ్యర్థులు నామినేషన్ వేసినప్పటి నుండి గ్రామ గ్రామాన మారుమోగిన వివిధ పార్టీల ప్రచార హోరు మంగళవారం సాయంత్రం తో ప్రచార ముగియడంతో బుధవారం ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతి పోలింగ్ స్టేషన్లో అధికారులు 30న జరిగే ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు. జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఎన్నికల అధికారి సూచన మేరకు తాసిల్దార్ పిల్లి రాంప్రసాద్ ఎంపీడీవో సుంచు శ్రీనివాస్ ఎస్ఐ వరాల శ్రీనివాస్ మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలు అయినా పిండిప్రోలు బీరోలు సుబ్లేడు తెట్టెలపాడు జల్లేపల్లి తిరుమలాయపాలెం



పలు గ్రామాల్లో పోలీస్ అధికారులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా 40 గ్రామ పంచాయతీల పరిధిలోని 49.603 వేల ఓట్లు ఉండగా దానిలో పురుషులు 24.159 స్త్రీలు 25.444 ఉన్నారు. దీనిలో అధికారులు ప్రజలు తమ సద్వినియోగం చేసుకునేందుకు అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలో పాలేరు నియోజకవర్గం ఎంతో ప్రతిష్టాత్మంగా తీసుకున్న అధికార పార్టీ అభ్యర్థిని గెలిపియడానికి కృషి చేశాయి అంతే విధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపియడానికి తమ పార్టీ వారు శక్తి వంచన లేకుండా గెలుపే లక్ష్యంగా ప్రచార నిర్వహించారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్

**- ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం**

*పెనుబల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త*

నేడు జరగనున్న అసెంబ్లి ఎన్నికల నేపథ్యంలో పెనుబల్లి మండలంలోని పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను బుధవారం ట్రైనీ కలెక్టర్ మయాన్ సింగ్ పరిశీలించారు. మండలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు అధికారి ఎఈఆర్ఓ పర్యవేక్షణలో అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశారు. పోలింగ్ సజావుగా జరిగేందుకు ఎన్నికల అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగు బూత్‌లు, పెనుబల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మూడు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. ఓటర్‌కు అవగాహన కల్పించే విధంగా ప్ల కార్డులు ఏర్పాటు చేశారు. మండలంలో సరికొత్త మహిళ ఆదర్శ మోడల్ పోలింగ్ స్టేషన్‌ని ఏర్పాటు చేశారు.



ఓటర్లకు సమాచారం కొరకు ప్రత్యేక హెల్ప్ డెస్క్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అలాగే వరుసలో నిలబడి ఇబ్బంది పడకుండా వృద్ధ మహిళలకు, గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక విశ్రాంతి బూత్‌లను అలాగే ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వంటి వైద్య సౌకర్యాలతో ప్రత్యేక మోడల్ బూత్‌లను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రత్యేక కేంద్ర బలగాలను మోహరించారు. ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై ట్రైనీ కలెక్టర్ ఎన్నికల అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలను జారీచేశారు.

మండలంలో మొత్తం 41,080 మంది ఓటర్లు....

పెనుబల్లి మండలంలో మొత్తం 41,080 మంది ఓటర్లు ఉండగా వీరిలో పురుషులు 20,262 మంది, మహిళలు 20,818 మంది ఓటర్లు ఉన్నారు. మండలం మొత్తం 50 బూత్‌లుగా ఏర్పాటు చేశారు. మండలంలో 119వ నెంబరు నుండి 168వ నెంబరు వరకు బూత్‌లను ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో పోలీస్‌లు 144 సెక్షన్ అమల్లో ఉంచారు. ఓటు హక్కు వినియోగించుకునే ప్రతి ఓటరు ఎన్నికల కమీషన్ సూచించిన 12 రకాల గుర్తింపు కార్డులను అనుమతిస్తారని, ఏదో ఒక గుర్తింపు కార్డు ఓటర్ తీసుకుని వెళ్ళాలని ఎన్నికల సంఘం సూచించింది.

# నేడు తీర్పు ఇవ్వనున్న 'ఓటరన్న'





**సత్తుపల్లి గడ్డ పై పాగా వేసేదెవరు ....?**

*సత్తుపల్లి, నవంబర్ 29, ప్రభాతవ్రార:*

సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుండి వివిధ పార్టీలకు చెందిన 123 మంది రంగంలో ఉండగా, వీరంతా గత 15 రోజులుగా నియోజకవర్గంలో వారి వారి ప్రచారాన్ని మైక్‌ల ద్వారా హోరా హోరీగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఓటర్లు 2 లక్షల 43 వేల 118 మంది ఓటర్లు తమ ఓటు హక్కు ద్వారా గురువారం తీర్పు ఇవ్వనున్నారు. ఈ నియోజకవర్గం పేరుకు ఎస్సీ నియోజకవర్గం అయినప్పటికీ జనరల్ అభ్యర్థులు పోటీ చేసే నియోజకవర్గంగా ప్రచారం తలపించింది. బీఆర్ఎస్ పార్టీ తరపున తాజా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కారు గుర్తుపై పోటీ చేస్తుండగా, సిపిఐ, తెలుగుదేశం, వైఎస్ఆర్‌టీపీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి డా. రాఘమయి దయానంద్ హస్తం గుర్తుపై పోటీ చేస్తున్నారు. రంగంలో వివిధ పార్టీలకు చెందిన వారు ఉన్నప్పటికీ ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మధ్య నువ్వా నేనా అన్నట్లుగా ప్రచారం కొనసాగింది. ఈ నియోజకవర్గం 1952 నుండి ఏర్పాటైన దగ్గరి నుండి 2018 వరకు 16 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరగగా, ఇందులో అత్యధికంగా తొమ్మిది సార్లు కాంగ్రెస్ అభ్యర్థులను ఓటర్లు ఆదరించిన సంఘటనలు ఉండగా, 6 సార్లు తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను ఓటర్లు ఆదరించారు. ఒక సారి పిడిఎఫ్ పార్టీకి చెందిన వారిని ఆదరించారు. ఈ నియోజకవర్గం ఆంధ్రా సరిహద్దుల్లో ఉండటం వల్ల ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన దగ్గరి నుండి 2014, 2018లో రెండు సార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఈ ప్రాంత ఓటర్లు గతంలో అంతగా ఆదరించిన దాఖలాల్లేవు. రెండు సార్లు తెలుగుదేశం పార్టీనే ఓటర్లు ఆదరించిన చరిత్ర ఉంది. మరి ఇలాంటి భిన్న సంస్కృతులకు నిలయమైన ప్రజలు నేడు జరగనున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఆదరిస్తారా .. ? , కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తారా ...? సత్తుపల్లి గడ్డపై ఏ పార్టీ వారు పాగా వేస్తారోనని ఈ ప్రాంత ప్రజలలో ఆసక్తి కరమైన చర్చ జరుగుతుంది.

## నియోజకవర్గంలో 2 లక్షల 43 వేల మంది ఓటర్లు :

సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 5 మండలాల పరిధిలో 2 లక్షల 43 వేల 118 మంది ఓటర్లు ఉండగా, వీరిలో పురుషుల కంటే మహిళలే అధికంగా ఉన్నారు. పురుష ఓటర్లు 1 లక్షా 18 వేల 885 మంది ఓటర్లు ఉండగా, మహిళా ఓటర్లు 1 లక్షా 24 వేల 225 మంది కాగా, జెండర్‌లు 8 మంది ఉన్నారు. నియోజకవర్గంలో 5 మండలాల్లో ప్రతి మండలంలో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. మండలాల వారిగా ఓటర్లు సత్తుపల్లి మండలంలో 75 బూత్‌లలో 64,259 మంది ఓటర్లకు పురుషులు 30,971 మంది, స్త్రీలు 33,281 ఓటర్లు. తల్లాడ మండలంలో 57 బూత్‌లలో 45,747 మంది ఓటర్లకుగాను పురుషులు 22,529 మంది. మహిళా ఓటర్లు 23,217 మంది ఉన్నారు. జెండర్ ఒకరు. కల్లూరు మండలంలో 63 బూత్‌లలో 53,475 మంది కాగా, పురుష ఓటర్లు 26,193 మంది. మహిళలు 27,282మంది. పెనుబల్లి మండలంలో 50 బూత్‌లలో 43,174 మంది ఓటర్లుకు గాను పురుషులు 21, 148 మంది. మహిళలు 22,016 మంది. వేంసూరు మండలంలో 46 బూత్‌లలో 36,463 మంది కాగా, పురుషులు 18,044మంది. మహిళలు 18,419 మంది ఓటర్లు ఉన్నారు. పైన తెలిపిన ఓటర్లు గురువారం ఉదయం 7. గంటల నుండి సాయంత్రం 5. గంటల వరకు జరిగే పోలింగ్‌లో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వీరి కోసం 363 ఈవిఎంలను ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు.




## ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి



*మిర్యాలగూడ,నవంబర్ 29 ప్రభాతవార్త*

శాసనసభ సాధారణ ఎన్నికల్లో భాగంగా ఈనెల 30న ఉదయం 7గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించనున్న పోలింగ్ ప్రక్రియను ప్రశాంతవాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేందుకు పోలీస్‌శాఖ పటిష్ట చర్యలు చేపట్టిందని ఎన్నికల పోలీస్ పర్యవేక్షకులు వినయ్‌ఖన్నా, డివిజనల్ పోలీస్‌అధికారి పి.వెంకటగిరిలు తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం వద్ద వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలోని 263 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు గాను 6 కంపెనీల కేంద్ర సాయుధబలగాలు, 720మంది సిబ్బందితో పాటు 387 మంది సివిల్ పోలీస్‌లు బందోబస్తు విధుల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. వీరితో పాటు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్విక్‌రియాక్షన్ టీమ్‌లను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని 32 రూట్లుగా విభజించి వైర్లెస్‌సెట్‌లతో పోలింగ్ ప్రక్రియ ముగిసేంత వరకు అర్మర్ బలగాల గస్తీతో నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరం వరకు ఎలాంటి ప్రచారాలు నిర్వహించవద్దని, 144 సెక్షన్ అమలులో ఉన్నందున ప్రజలు గుంపులు గుంపులుగా తిరగరాదని, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించి ఎన్నికల నిర్వహణకు సహకరించాలన్నారు.

## మూడు రోజులపాటు పత్తి కొనుగోలు నిలిపివేత

*కారేపల్లి,నవంబర్ 28, ప్రభాతవార్త :*

కారేపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ప్రియ కోటెక్స్ జిన్నింగ్ మిల్లులో సీసీఐ డిసెంబర్ 1,2,3 తేదీలలో పత్తి కొనుగోలు నిలిపతది వేస్తున్నట్టు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ వర్గాల ద్వారా తెలిసింది. జిన్నింగ్ మిల్లు వద్ద బుధవారం తెలిసిన సమాచారం మేరకు సీసీఐ ఇప్పటి వరకు కొనుగోలు చేసిన పత్తిని జిన్నింగ్ చేయుటకు సమయం పడుతున్నందున, మూడు రోజులపాటు పత్తి కొనుగోలు నిలిపివేసినట్లు తెలుస్తుంది డిసెంబర్ 4వ తేదీ నుండి సీసీఐ తిరిగి యధావిధిగా పత్తిని కొనుగోలు చేస్తారని, పత్తి రైతులు ఈ సమాచారాన్ని గమనించాల్సిందిగా మార్కెట్ వర్గాల తెలుపుతున్నాయి.

# నియోజకవర్గంలో పోలింగ్ ఏర్పాట్లు పూర్తి

**పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లిన సామగ్రి**

**కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

*సత్తుపల్లి, నవంబర్ 29, ప్రభాతవ్రార:*

సత్తుపల్లి నియోజకవర్గంలో నేడు జరగనున్న పోలింగ్ దృష్ట్యా అన్ని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సత్తుపల్లి ఎన్నికల అధికారి అశోక్ చక్రవర్తి, కల్లూరు ఏసీపీ బొజ్జా రమానుజం తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 292 పోలింగ్ కేంద్రాలకు బుధవారం ఎన్నికల సిబ్బంది పోలింగ్ సామాగ్రిని ప్రైవేటు బస్సులలో గట్టి పోలీస్ భద్రత మధ్య కేంద్రాలకు తరలించడం జరిగింది. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 292 పోలింగ్ కేంద్రాల్లో 2500 మంది పోలింగ్ సిబ్బంది తమ విధులను నిర్వహించనున్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 81 సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించి



ఇక్కడ భద్రత ఏర్పాటు చేశామని, 35 లోకేషన్‌లలో ఐదు మోడల్ స్టేషన్‌లు ఏర్పాటు చేశామని అశోక్ చక్రవర్తి, రామానుజంలు తెలిపారు. 292 పో లింగ్ కేంద్రాలలో వెబ్ కెమెరాలతో కూడిన పకడ్బంధీ చర్యలు తీసుకున్నామని, ఈవిఎంలు, డిస్ట్రిబ్యూషన్ ఓటింగ్ అనంతరం తిరిగి తీసుకునేందుకు 14 స్టాల్స్ ఏర్పాటు చేశామని వారు అన్నారు.



***కేంద్రాల వద్ద 144 సెక్షన్ :***

ఎనియోజవకర్గంలో 292 పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేశామని, ఎన్నికలు ప్రశాంత వాతావరణలో నిర్వహించేందుకు 660 మంది కేంద్ర బలగాలు, స్పెషల్‌ఫోర్స్, జిల్లా ఫోర్స్‌తో గట్టి భద్రత ఏర్పాటు చేశామని కల్లూరు ఏసిపి బొజ్జా రామానుజం తెలిపారు. కేంద్ర బలగాలు 210 మంది, మధ్య ప్రదేశ్ రాష్ట్రం నుండి 240 మంది స్పెషల్ ఫోర్స్, 210 జిల్లా ఫోర్స్‌తో కేంద్రాల వద్ద గట్టి భద్రత ఏర్పాటు చేశామని అన్నారు. ఏఎస్పీ కుమార స్వామి పర్యవేక్షణలో కల్లూరు ఏసిపి బి. రామానుజం మరియు శంకరయ్యల ఆధ్వర్యంలో సిఐలు సిహెచ్ హనోక్, జె . మోహన్‌బాబులతో 13 మంది సీఐలు, 15 మంది ఎ స్ఐతో గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. అన్ని పార్టీలకు చెందిన నాయకులు పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా సహకరించాలని వారు కోరారు.

## దుమ్ముగూడెంలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

### సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో భారీ బందోబస్తు







దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
దుమ్ముగూడెం మండలంలోని గురువారం పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. దుమ్ముగూడెం మండలంలోని 40 పోలింగ్ కేంద్రాలు ఉండగా 34,658 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో 16,490 పురుష ఓటర్లు కాగా, మహిళలు 18,168 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. దుమ్ముగూడెం మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రల వద్ద బుధవారం నుండి గట్టి పోలీస్ బందోబస్తు పెట్టారు. ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు దుమ్ముగూడెం మండలంలోని పైడిగూడెం, గౌరవరం, మారాయిగూడెం, చెరుపల్లి, కొత్తపల్లి, కమలాపురం, చిన్న నల్లబెల్లి తదితర పోలింగ్ కేంద్రల వద్ద అదనపు పోలీస్ బలగాలను ఉంచి, పహరా కాస్తున్నారు. కొన్ని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు అయిన తూరుబాకా, నర్సపురం, సీతానగరం తదితర గ్రామాలలో శాంతియుతంగా పోలింగ్ నిర్వహించేందుకు అధికారులు, పోలీస్ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. దుమ్ముగూడెం మండలంలో ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే గతంలో పలు క్రిమినల్ కేసుల్లో నిందితులుగా ఉన్నవారిని బైండోవర్ కేసులు పెట్టి హెచ్చరికలు జారీ చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే రూ.లక్ష జరిమానా, 6 నెలలు జైలు శిక్ష విధిస్తామని అధికారులు బైండోవర్ కేసులు నమోదైన వారిని హెచ్చరించారు. దుమ్ముగూడెం మండలంలోని పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు చేసిన ఏర్పాట్లను కేంద్ర, రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు దుమ్ముగూడెంలో పర్యటించి పరిశీలించారు. గురువారం ఉదయం 7 గంటల నుండి 4 గంటల వరకు దుమ్ముగూడెం మండలంలో పోలింగ్‌ను నిర్వహిస్తారు.

# నేడే పోలింగ్...

**ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ**

**పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ**

**పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది**

**పరిశీలించిన ఎన్నికల అధికారి, ఎన్నికల పరిశీలకులు**

కొత్తగూడెం, నవంబర్ 29 – ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సమయం ఆసన్నమైంది... ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలు కొని గురువారం జరిగే పోలింగ్‌తో చాలా వరకు ఎన్నికలు ప్రక్రియ ముగిసిందనే చెప్పవచ్చు. ఎందుకంటే ఎన్నికల నిర్వహణలో అతి కీలకమైన, ఎంతో ముఖ్యమైన ఘట్టం పోలింగ్. ఈ పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అయితే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వదనద పోలీసులు మరింత పటిష్ట నిఘాను ఏర్పాటు చేశారు. పోలింగ్ జరిగే సమయంలో అల్లర్లు, గొడవలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ముందస్తుగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను అమలు చేశారు. జిల్లా కేంద్రం సమీపంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఉదయం 6 గంటలకే సిబ్బంది చేరుకున్నారు. ఆయా పోలింగ్ బూత్‌ల వారీగా విధులు కేటాయించిన సిబ్బంది అందరూ ఎవరికి కేటాయించిన టేబుల్లో వారికి వారు కూర్చొని ఎన్నికల సామాగ్రి వచ్చిందా లేదా అని సరిచూసుకొని తమకు కేటాయించిన రూట్‌ల వారీగా అందరూ బయల్దేరి వెళ్లారు. ఈ పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాన్ని ఎన్నికల పరిశీలకులు కమల్ కిషోర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. కొత్తగూడెం నియోజకవర్గంలో మొత్తం 253 పోలింగ్ కేంద్రాలు ఉండగా 253 మంది పీవోలు, 253 మందిఏపీవోలు, 506 మంది ఓపీవోలను కేటాయించారు.

**జిల్లా వ్యాప్తంగా ఈవీఎంలు, వీవీప్యాట్‌లు పంపిణీ చేసిన వివరాలు ఇలా ఉన్నాయి...**

| నియోజకవర్గం | బీయూ యూనిట్లు | సీయూ యూనిట్లు | వీవీప్యాట్ యూనిట్లు |
|---|---|---|---|
| పినపాక | 36 | 451 | 348 |
| ఇల్లెందు | 31 | 445 | 345 |
| కొత్తగూడెం | 665 | 473 | 359 |
| అశ్వారావుపేట | 240 | 326 | 262 |
| భద్రాచలం | 229 | 318 | 254 |





## ఉల్లాసంగా...ఉత్సాహంగా...

## రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థుల వనసమారాధన

ఖమ్మం విద్యా విభాగం,నవంబర్ 29, ప్రభాతవార్త :
స్థానిక శ్రీనగర్‌కాలనీలోని రెజొనెన్స్ స్కూల్ విద్యార్థుల విహారయాత్ర కార్తీకమాస వనసమారాధనను పాఠశాల డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి విద్యార్థుల కేరింతల నడుమ భక్తి ప్రపత్తులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను, మానసికోల్లాసాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో చెరుకూరి గార్డెన్స్‌లో విహారయాత్రను నిర్వహించామని, కార్తీక మాసంలో ఇలాంటివి ఏర్పాటుచేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని, విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా శారీరక, మానసిక ఉల్లాసం కోసం, కలసిమెలసి ఉండటం, ప్రకృతిని ఆరాధించటం వంటి విషయాలపై అవగాహన కలిగించటం కోసం రెజొనెన్స్ స్కూల్ వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని, మాట్లాడుతూ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా నాణ్యమైన విద్యతోపాటు పిక్‌నిక్‌లు, ఫీల్డ్ ట్రిప్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ నిరతంరం మంచి ప్రణాళికలతో విద్యార్థులను విజ్ఞానవంతులుగా చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యం. ప్రసన్న రావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.






## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం





భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు..

## జలగం క్యాంపు కార్యాలయంలో తనిఖీలు

కొత్తగూడెం, నవంబర్ 29 – ప్రభాతవార్త:
జిల్లా కేంద్రం సమీపంలోని లక్ష్మీదేవిపల్లిలో ఉన్న మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావు క్యాంపు కార్యాలయంలో బుధవారం రాత్రి ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీలు చేపట్టింది. ఎన్నికల సందర్భంగా డబ్బులుపంపిణీ చేస్తున్నారని ఫిర్యాదులు రావడంతో వెంటనే స్పందించిన అధికారులు అక్కడికి చేరుకొని క్యాంపు కార్యాలయంలోని ప్రతీ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో ఎలాంటి డబ్బులు దొరకలేదని అధికారులు తెలిపారు.

## విధులకు గైర్హాజరైన సిబ్బంది సస్పెండ్

కొత్తగూడెం, నవంబర్ 29 – ప్రభాతవార్త:
పినపాక నియోజకవర్గంలో పోలింగ్ విధులకు కేటాయించిన సిబ్బంది విధులకు గైర్హాజరైనందుకు ఎన్నికల సంఘం నియమావళి మేరకు విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు రిటర్నింగ్ అధికారి ప్రతీక్‌జైన్ తెలిపారు. సస్పెన్షన్ సమయంలో కార్యస్థానం విడిచి వెళ్లవద్దని ఆదేశించారు. తొలగించిన వారిలో శ్యామల సత్తిబాబు ఓపీవో, కవిత ఎస్‌జీటీ, ఎంపీపీఎస్ గంగోలు, దుమ్ముగూడెం మండలం, ఎంజే రాణి స్కూల్ అసిస్టెంట్, ఎంపీయూపీఎస్ సోములగూడెం పాల్వంచ, శర్మలను విధుల నుంచి తొలగించారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన రూ.7.7 లక్షల నగదు స్వాధీనం

పాల్వంచ క్రైం, నవంబర్ 29 – ప్రభాతవార్త:
మండలంలోని నాగారం గ్రామంలో వీసంశెట్టి శ్రీనివాస్‌రావు ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రూ.7 లక్షల 70 వేల నగదును ఎటువంటి ఆధారాలు చూపిన కారణంగా అధికారులు సీజ్ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా ఆ డబ్బులను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు పాల్వంచ పోలీసులు తెలిపారు.